డ్రైనేజి పూడికతీత పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పీఎం పాలెం : కొమ్మాది నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వరకూ రూ. 74.50 లక్షలతో నేషనల్ హైవే కి ఇరువైపులా డ్రైనేజ్ పూడిక తీసే పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా డ్రైనేజ్ పూడిక తీయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షాలు పడినా.. డ్రైనేజీ పొంగినా.. కాల్వలో మురుగంతా రోడ్డు మీదకి చేరి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందన్నారు. జీవీఎంసీ 5, 6, 7 వార్డులకు ఉపయుక్తంగా ఉండే ఈ పనులను వర్షా కాలంలోపే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భీమిలి జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, అచ్యుతరావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ వద్ద నుండి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు గ్రీన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశముల మేరకు అటవీశాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జీవీఎంసీ తదితర శాఖల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో దాదాపు 5 లక్షల మొక్కలను నాటే కార్యక్రమం ప్రారంభించి చేపట్టబోతున్నామన్నారు. జిల్లాలో మిలియన్ ప్లస్ మొక్కలను నాటడం టార్గెట్‌గా నిర్ణయించుకున్నామని, అందులో భాగంగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్, వీఎంఆర్డీఏ, అటవీశాఖ, జీవీఎంసీ, హార్టికల్చర్, డ్రామా తదితర ప్రభుత్వ శాఖల ద్వారా 10 లక్షల మొక్కలను నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా స్వస్తి పలికి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని కోరారు. గుడ్డ లేదా నార సంచులను వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల మన కళ్ళకు కనపడని హాని జరుగుతుందని, అంతేకాకుండా క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులకు మూల కారణం కూడా అవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రంలో పడటం వలన సముద్ర జీవరాసులకు ఎంతో నష్టం జరుగుతుందన్నారు. జీవీఎంసీ నుండి 6,000 మంది శానిటరీ సిబ్బంది నిరంతరం నగర పరిశుభ్రతకు కృషి చేస్తున్నారని తెలిపారు. డిమాండ్ లేకుంటే ఉత్పాదన తగ్గుతుందని అందువల్ల ప్రజలు ప్లాస్టిక్ నిషేదించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మొక్కలు నాటేందుకు భాగస్వామ్యం అయిన దివీస్, లారా, కోరమండల్, మాట్రిక్స్, అలోవెరా తదితర పరిశ్రమల తో పాటు, వివిధ స్వచ్ఛంద సంస్థలు,వివిధ పరిశ్రమలకు చెందిన సభ్యులకు ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. గ్రీన్ ర్యాలీ ప్రారంభానికి ముందు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏయూ కన్వెన్షన్ సెంటర్లో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ & జూక్యూరేటర్ మంగమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జీవీఎంసీ, అటవీ శాఖ, పోలీస్ శాఖ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాఖపట్నం : "బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తరిమికొట్టి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుటకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు విశాఖ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని పెందుర్తి లో గల ఆదిత్య నగర్ పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ఆదిత్యనగర్ నిర్వాశితులతో కలసి అవగాహన కార్యక్రమంలో పాల్గొని పార్కులో మొక్కలను నాటి అందరికీ స్పూర్తిని కలిగించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. పర్యావరణాన్ని కాపాడితే మనల్ని మనం కాపాడుకున్నట్లేనని, నేడు ప్రతీ ఒక్కరూ ప్రతి కొనుగోలుకు ప్లాస్టిక్ వస్తువుపై ఆధారపడుతూ నిత్యం ప్లాస్టిక్ వినియోగానికి బానిసలైపోతూ, అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. ఈ ప్లాస్టిక్ వినియోగం వలన జల జీవరాసులు భూమి మీద నివసించే జీవరాశులతో పాటు మానవాళికి ఈ భూమికి హాని జరుగుతుందన్నారు. మనం నిత్యజీవితంలో వాడుతున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, ప్లేట్లు, కప్పులు, స్పూన్లు ఇతర ప్లాస్టిక్ వస్తువులు తిరస్కరించి వాటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని నెరవేర్దామన్నారు. అనంతరం ఆదిత్యనగర్ నివాసితులు, అధికారులతో కలసి పర్యావరణ పరిరక్షణకు అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ కె.హేమావతి, ఎ.ఎమ్.ఒ.హెచ్ బి.అప్పలనాయుడు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు కె.ప్రవీణ్ కుమార్, సహాయక ఇంజినీరు రాజశేఖర్, సచివాలయ కార్యదర్శులు, యుసిడి సిబ్బంది, ఆదిత్యనగర్ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 72వ వార్డు పరిది విద్యానగర్ పార్కులో గురువారం వార్డు కార్పొరేటర్ ఏ.జె స్టాలిన్‌తో కలిసి కమిషనర్ శేషాద్రి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం లోనే పర్యావరణ పరిరక్షణలో విశాఖ నగరం 3వ స్థానంలో ఉందని, మొదటి స్థానం కోసం పచ్చదనం పెంపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. విరివిగా మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. వార్డు కార్పొరేటర్ స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఏ.లక్ష్మణ్ రావు, సి.హెచ్.కన్నారావు, సాలాపు రామారావు, సిపిఐ కార్యదర్శి జి.ఆనంద్, విద్యానగర్ కాలనీ ప్రతినిధులు బి.సత్యనారాయణ, ఎంఎస్.ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, ఆర్.చిన్నయ్య, డి.నీలకంఠం, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర 6 లైన్‌ల ప్రాజెక్ట్ ప్రతిపాదన అభినందనీయం

దంతపురం పర్యాటక శాఖ అధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందన, ప్రతిపాదనలు అభినందనీయమని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యులు ప్రొఫెసర్ కే ఎస్ చలం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం అభివృద్ధిపై కేంద్ర మంత్రి చూపిస్తున్న శ్రద్ధ, చేపట్టిన కార్యాచరణ ప్రశంసనీయం అన్నారు. ముఖ్యంగా పాతపట్నం అమ్మవారి గుడి మీదుగా వెళుతున్న బ్రిడ్జి డిజైన్ మార్చి గుడికి అడ్డులేకుండా వుండాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరడం అభినందనీయం. అదేవిధంగా నరసన్న పేట నుండి ఇచ్చా పురం కు ఆరు లైన్లు రోడ్డు కావాలని కోరడం చాలా బావుంది. మంచి పరిణామం. అయితే అది శ్రీకాకుళం (చికోల్)నుండే వుంటే బావుంటుంది . అదే విధం గా బుద్ధిని దంతం ఉన్న చారిత్రక ప్రదేశం దంతపురం, ఆ నాటి కళింగ రాజధాని సింహపురం-సింగుపురం కేంద్ర ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అధీనంలోకి తీసుకొని పర్యాటక ప్రాంతంగా మార్చాలని కోరాలని చలం విజ్ఞప్తి చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన దంతపురం భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాంపురంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి మండలం రాంపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్వచ్ఛ-ఆంధ్ర స్వర్ణ-ఆంధ్ర 2047 కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ లో పంటలు విత్తనాలు ఎరువులు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. పశు సంవర్ధక శాఖ, మత్స్య సంపద శాఖల ఆధ్వర్యంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో జిల్లా జాయింట్ డైరెక్టర్ పశు సంవర్ధకశాఖ డాక్టర్ కరుణాకరరావు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య భీమా, పాల ఉత్పత్తి గురించి వివరించారు. మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్ల ద్వారా ఆధునిక వ్యవసాయం గురించి, సోలార్, సూర్యా ఘర్ పథకం,పశువుల దాణా, గోకులం షెడ్స్, గడ్డి పెంపకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి వేరుశెనగ, నువ్వులు, మినుములు , కంది తదితర విత్తనాలు, ఎరువులు, యూరియా, సబ్సిడీపై రైతులకు అందించాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా రవికుమార్, డా. డి.ఇందిర, డా.సుకన్య పాల్గొని మాట్లాడారు. రాంపురం గ్రామ వ్యవసాయ అధికారి గాయత్రి , పశుసంవర్ధక అధికారి మణి, గ్రామ నాయకులు కుచ్చు కన్నయ్య, ఏ.బంగారునాయుడు, ఆర్.కనకరాజు, పి.కనకరాజు,రైతులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత : ఆర్డీఓ శంకర్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత జిల్లా రెవిన్యూ అధికారి భవాని శంకర్ అన్నారు ఈరోజు ఆయన నిర్వహించిన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల కార్మిక రహిత విశాఖ కొరకు అన్ని డిపార్ట్మెంట్స్ కలిసి పనిచేయాలని అన్నారు. బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ చట్టం 1986 సవరణ చట్టం 2016 మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తిలోనైనా 14 నుండి 18 సంవత్సరాలలోపు బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకుని పని చేయించిన చట్ట ప్రకారం నేరమన్నారు బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు బాలలకు ఎదురయ్యే వివిధ సమస్యలు బడి బయట పిల్లలు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమంలో బాల కార్మికులు కలిగిన ప్రదేశాలను నూతనంగా గుర్తించి వాటిని కూడా పరివేక్షించి బాల కార్మికులు రెస్క్యూ చేసి వారిని రిహాబిలెట్ చేయవలసిన అవసరం ఉందని అన్నారు అంతేకాకుండా బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యాక్సిస్ టు జస్టిస్ అప్ హోల్డ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జి డేవిడ్ రాజు మాట్లాడుతూ స్కూలు మానేసిన పిల్లలే బాల కార్మికులుగా పనిచేస్తున్నారని వారిని తిరిగి బడిలో జాయిన్ చేసి చదువుకునే విధంగా తోడ్పాటును అందిస్తామని అన్నారు ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ కమిషనర్ లేబర్ సునీత ,మహిళా సిసు సంక్షేమ శాఖ నోడల్ ఆఫీసర్ శారదా దేవి డిసిపిఓ మమత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో 5వ వార్డు

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మరింత అభివృద్ధి
5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర-పీఎం పాలెం : విశాఖపట్నం జీవీఎంసీ ఐదవ వార్డ్ లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈరోజు వార్డు పరిధిలోగల నగరంపాలెం నుండి శివశక్తి నగర్ రోడ్డును కలుపుతూ సుమారు 43 లక్షల వ్యయంతో వేస్తున్న బిటి రోడ్డు పనులను కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వార్డులో సుమారు ఐదు కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా ప్రజల త్రాగునీటి సమస్యకై సాయిరాం కాలనీ కొండవాలు ప్రాంతాల్లో సుమారు మూడు కోట్ల వ్యయంతో స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పనులు చేపడుతున్నామని అలాగే వరదేశిపాలెం నుండి నేషనల్ హైవే వరకు సుమారు 40 లక్షల వ్యయంతో బిటి రోడ్డు, వికలాంగుల కాలనీ నుండి వైయస్సార్ కాలనీ వరకు సుమారు 43 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు, కొమ్మాది పెట్రోల్ బంక్ నుండి వికలాంగుల కాలనీ వరకు సుమారు 45 లక్షల వ్యయంతో కాలువలు బిటి రోడ్లు ఇంకా వార్డులో సుమారు రెండు కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, కాలువలు, మెట్లు మార్గాలు, సామాజిక భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని ఇదంతా ఏడాది కాలంలోనే స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారి చొరవతో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాంద్రాశి అప్పలరాజు, వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ(జపాన్), ఈగల రవి,కురుమోజు శ్రీను స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నయనానందంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం నయనానందంగా జరిగాయి. ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆదేశాల మేరకు పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు పర్యవేక్షణలో అర్చక స్వాములు వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కళ్యాణ మండపం లో వేదికపై అధీష్టింపజేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం ఆర్జిత సేవలు కమనీయంగా జరిగాయి. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవ మూర్తి గోవింద రాజ స్వామి వారిని మండపంలో అధిష్టింప జేశారు. పాల్గొన్న భక్తుల యొక్క గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం సేవలను జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాలు తర్వాత భక్తులకు వేదాశీర్వచనం, శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నవీన సాంకేతికతలపై నైపుణ్యాల అభివృద్ధికి ఎన్ఎస్ఆర్ఐటీ-బిఎస్ఎన్ఎల్ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-అనందపురం : మండలంలోని సొంట్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ సంస్థ, భారత సంచార నిగమ్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం కుదిరిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంభూ ప్రసాద్ తెలిపారు. ఈ ఒప్పందం విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక రంగాలలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి దోహదపడేలా రూపొందించ బడిందన్నారు. ఈ ఒప్పందం కింద, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , మెషీన్-టు-మెషీన్ కమ్యూనికేషన్, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీస్, జనరేటివ్, డిజిటల్ ట్విన్స్, మరియు ఇండస్ట్రీ 4.0 సంబంధిత భావనలపై నైపుణ్యం పెంపొందించేందుకు ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయన్నారు. విద్యార్థులకు పరిశ్రమ అనుభవం, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల రూపంలో ప్రాయోగిక అవగాహన లభించనుంది. ఇది విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య ఖచ్చితమైన అనుసంధానానికి దోహదపడే ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోందన్నారు. ఈసందర్భంలో ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్ చీఫ్ మెంటరింగ్ అధికారి డా. పి. ఎస్. రాజు బిఎస్ఎన్ఎల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో బిఎస్ఎన్ఎల్ మద్దతు ఎంతో విలువైనదిగా వారు పేర్కొన్నారు. "భవిష్యత్ ప్రపంచాన్ని రూపుదిద్దుతున్న సాంకేతికతలతో మా విద్యార్థులు అధ్యాపకులు బాగా అనుసంధాన మవ్వడానికి ఈ భాగస్వామ్యం మార్గం సుగమం చేస్తుందన్నారు,"ఇది పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మా విద్యార్థులను సిద్ధం చేయాలనే మా దృఢ సంకల్పానికి అనుగుణంగా ఉంది." ఈ ఒప్పందం ద్వారా, ఎన్ఎస్ఆర్ఐటీ ఆధునిక సాంకేతిక విద్యకు కేంద్రబిందువుగా ఎదిగి, డిజిటల్ యుగం అవసరాలకు తగిన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల సందర్శన

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఫైనాన్స్ మేనేజర్ విజయ శేఖర్

విశాలాంధ్ర-అనందపురం : వెల్లంకి గ్రామపంచాయతీలు గురువారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనితీరును స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఫైనాన్స్ మేనేజర్ విజయ శేఖర్ సందర్శించారు. తయారీ కేంద్రం యొక్క పనితీరు రికార్డ్ నిర్వహణపై పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తయారీ కేంద్రాల వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్, స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపీడీవో భూపతి .సత్యనారాయణ, మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీరామ్ మూర్తి, మండల కోఆర్డినేటర్ శీను, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీ లా సెట్, ఎడ్సెట్ ఎగ్జామ్స్

విశాలాంధ్ర-అనందపురం : మండలంలో సొంట్యాం ఎన్ఎస్ఆర్ఐటి కళాశాలలో గురువారం ఏపీ లా సెట్, ఎడ్సెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నిర్వహించిన లా సెట్ పరీక్షకు మొత్తం 200 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించగా, వారిలో 155 మంది హాజరయ్యారు. 45మంది పరీక్షకు హాజరు కాలేదు. ఈ పరీక్షలను కళాశాల పరిశీలకులు రామాంజనేయులు పర్యవేక్షించారు. లా సెట్ ప్రత్యేక పరిశీలకుడిగా డాక్టర్ సి.వి.ఎస్. రవీంద్రనాథ్ విధులు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన ఏపీ ఎడ్సెట్ పరీక్షకు 200 మంది అభ్యర్థుల్లో 168మంది హాజరయ్యారు. 32 మంది గైర్హాజరయ్యారు. ఎడ్సెట్ ప్రధాన పరిశీలకుడిగా ఆంధ్ర యూనివర్సిటీ నుండి డాక్టర్ పి.ఆర్. ప్రకాష్‌రావు పాల్గొన్నారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్‌తో పటుబందోబస్తు కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

బౌద్ధమతం శాంతిని ప్రభోదిస్తుంది

శ్రీలంక బౌద్ధ గురువు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రసంగం

విశాలాంధ్ర-విశాఖపట్నం : శ్రీలంకలోని థెరవాద సంప్రదాయానికి చెందిన బౌద్ధ సన్యాసి గల్కండెగమ ఉదిత థెరో ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగంలో 'బౌద్ధమతం మరియు శాంతి విద్య'పై ఈరోజు ప్రసంగం చేసారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులకు బౌద్ధ బోధనల లెన్స్ ద్వారా శాంతి యొక్క ఆధ్యాత్మిక మరియు తాత్విక కోణాలతో నిమగ్నమయ్యే అరుదైన అవకాశాన్ని అందించింది. ఆధునిక కాలపు సంఘర్షణలను పరిష్కరించడంలో మరియు అంతర్గత సామరస్యాన్ని పెంపొందించడంలో నాలుగు గొప్ప సత్యాలు మరియు అష్టాంగ మార్గం యొక్క ఔచిత్యాన్ని ఉదిత థెరో నొక్కిచెప్పారు. విద్యా విభాగ అధిపతి ప్రొఫెసర్ టి. షారన్ రాజు సమావేశాన్ని స్వాగతించారు మరియు ఉపాధ్యాయ శిక్షణ మరియు యువత అభివృద్ధిలో శాంతి విద్య యొక్క పరివర్తనాత్మక పాత్ర గురించి మాట్లాడారు. డీన్ వాన్ లెవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, భారతీయ సంప్రదాయాలు మరియు ప్రపంచ శాంతి నిర్మాణ చట్రాల సంగమాన్ని హైలైట్ చేశారు. ఈ సందర్భంగా గల్కండెగమ ఉదిత థెరోకు స్పిరిట్యుయల్ సైంటిస్ట్ అవార్డు ను అందజేశారు.

కాలుష్యాన్ని నివారించకపోతే, రాబోయే తరాలకు ఇబ్బందులే...

విశాలాంధ్ర-ఆనందపురం : ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవ సందర్భంగా వేములవలస బ్రిడ్జ్ కూడలి నందు, ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ఆర్ఎంపీ అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కాలుష్యాన్ని నివారించకపోతే, భావితరాల వారికి ప్రమాదం అని, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ పదార్థాలు నిషేధించడం, ప్రజలందరి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు కె.ఎన్.రావు, కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి రామ కోటేశ్వరరావు, జి అప్పలరాజు, వినోదు, శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు మీసాలనాగేశ్వరరావు, ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి బోరు నిర్మాణ పనులు అడ్డగిస్తున్న వ్యక్తులపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పద్మనాభం : ప్రజల అవసరార్థం విజ్ఞప్తి చేయగా మంజూరు చేసిన జి వి ఎల్ నరసింహారావు, రాజ్యసభ ఎం పి,అభివృద్ధి నిధులతో పద్మనాభం మండలంలోని కొవ్వాడ పంచాయతీ,పాత కొవ్వాడ గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన తమటపు వారి వీధిలో త్రాగునీటి బోరు ప్లాట్ ఫారం నిర్మాణ పనులను అడ్డగిస్తున్న సిరికి త్రిమూర్తులు,మరి కొంతమంది వ్యక్తులపై పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు మండల తహసీల్దార్,ఎంపీడీవో,సిఐ, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారి కి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ త్రాగునీటి బోరు నిర్మాణానికి జీ వీ ఎల్ నరసింహారావు ,రాజ్యసభ ఎంపీ అభివృద్ధి అభివృద్ధి నిధుల నుంచి జిల్లా కలెక్టర్ లక్ష 20 వేల రూపాయలను మంజూరు చేసినట్టు బిజెపి నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ భూమి అయిన గ్రామ కంఠం సర్వే నెంబర్ 97 లో ప్రభుత్వ అనుమతితో సుమారు గత రెండు నెలల క్రితమే బోరు డ్రిల్లింగ్ చేయగా,బోరు ప్లాట్ ఫారం నిర్మాణ పనులను పాత కొవ్వాడ గ్రామానికి చెందిన సిరికి త్రిమూర్తులు,మరి కొంతమంది వ్యక్తులు అడ్డగిస్తున్నట్టు బిజెపి నాయకులు ఫిర్యాదులో తెలిపారు. ప్లాట్ ఫారం నిర్మాణ పనులు చేయడానికి ప్రయత్నించిన కార్మిక సిబ్బంది వద్ద నుంచి గుణపం,పార లను సిరికి త్రిమూర్తులు బలవంతంగా లాక్కొని దౌర్జన్యం చేస్తున్నట్టు వారు తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ ద్వారా పోలీస్ శాఖ,మండల పరిషత్ అభివృద్ధి శాఖ,ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ సంయుక్తంగా గ్రామకంఠం సర్వే నెంబర్ 97 ను పూర్తిస్థాయిలో నిర్ధారణ చేసి త్రాగునీటి బోరు నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఫిర్యాదులో

DISTRICT COLLECTOR AND MAGISTRATE, VISAKHAPATNAM

Urgent Short Tender Notice

RFP no. 001/DPC/IYD-2025/VSKP, date 04-06-2025
RFP no. 002/DPC/IYD-2025/VSKP, date 04-06-2025

RFPs are invited from the leading Event Management firms by the District Procurement Committee for two event works in connection with International Yoga Day 2025. The detailed RFPs can be downloaded www.visakhapatnam.ap.gov.in from 04-06-2025.

The last date for submission of bids is 07-06-2025 @ 3:00 PM

For more details contact:

Joint Collector's Office, District Collectorate, Maharanipeta, Visakhapatnam. E-mail: jcvizag@gmail.com. Cell Nos.: 94408 18023.

District Procurement Committee, Visakhapatnam.

ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-పెదగంట్యాడ : జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ అధ్వర్యంలో జరిగినవి. ఈరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి యాగశాల ప్రవేశం, అంతరాలయ దేవత పూజ, మూర్తి కుంభ, వాస్తు, యోగేశ్వర పూజ, ధ్వజ, కంభం, జలాధి వాసం, క్షీర దివాసం, ధాన్యాధివాసం, అగ్ని ప్రతిష్టాపన, పతాక ,ప్రతిష్ట, సంతార్థులకు గరుడ పొంగలి, నీరాజనం, మంత్రపుష్పం సమర్పించడం అయినది. సాయంత్రం 6 గంటలకు విశేష హోమాలు, పంచ సాయాధివాసం జరుపబడును. ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి రాజు, పార్వతి దేవి దంపతులు, మిత్తన అప్పల రెడ్డి ,లక్ష్మి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెట్లను పెంచుదాం... పర్యావరణాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర-విశాఖ : భూమి పొరలను నాశనం చేస్తూ పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వాడకంపై నిషేధాజ్ఞలను కఠినంగా అమలు చేయాలని పర్యావరణ ప్రేమికులు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఇస్కఫ్, గ్లోబల్ నెట్ వర్క్, సోషల్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జె. ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యావరణానికి విఘాతం కలిగించే రీతిలో అణుబాంబులతో సహా అనేక వినాశకర వస్తువులను యుద్ధాల పేరుతో వినియోగించడం ద్వారా మానవాళి సంవత్సరాల తరబడి వైకల్యం, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ యుద్ధం వద్దు, శాంతి ముద్దు అన్నారు. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి మాట్లాడుతూ 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం, 1972 వణ్య ప్రాణి సంరక్షణ చట్టం, 1974 నీటి వనరుల సంరక్షణ చట్టం వంటి చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండడం ద్వారా పర్యావరణానికి విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మలయాళీ వరల్డ్ కౌన్సిల్ సెక్రటరీ జోషి, గ్లోబల్ నెట్ వర్క్ ప్రతినిధి రాం ప్రభు, బసు పోతన, వై సత్యవతి, అల్లు వెంకటరమణ యాదవ్, పరమేశ్వరరావు, బి రాధా రాణి, డాక్టర్ బి విజయలక్ష్మి, మధుబాబు తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణలో ప్రజలు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు నినాదాలు ఇచ్చారు.

ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో...

పెందుర్తి : ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటారు. సెక్రటరీ టి. థియోఫిలస్, ప్రిన్సిపాల్, ఎన్ ఈ ఫ్లోరా, వైస్ ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ రావు, హిస్టరీ లెక్చరర్ డి. సింహాచలం, క్యాషియర్ శ్రీను విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యారు. అలాగే కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాంలో బాగంగా హిస్టరీ లెక్చరర్ డి. సింహాచలం, లైబ్రేరియన్ పి. సతీష్ ఆధ్వర్యంలో తవ్వవానిపాలెం ఆదర్శ్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తవ్వవానిపాలెం గ్రామ సర్పంచ్ బి. స్వామి నాయుడు, సెక్రెటరీ పి.వసంత పాల్గొని పర్యావరణ సమతుల్యాతకు తమ వంతు కృషి చేసిన ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమంలో 18 మంది ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వ్యవసాయ ఉత్పత్తులు, మార్కెట్ గురించి అధ్యయనం చేస్తున్నారని, మిగిలిన టీములు వివిధ గ్రామాల్లో కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం చేస్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమం వలన విజ్ఞానికి సంబందించిన విషయాలు నేర్చుకున్నారని, విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తూ, విజ్ఞానాన్ని నేరుగా గ్రామాల్లో రీసెర్చ్ చెయ్యడం వలన విద్యార్థులుకు సమాజం పైన బాధ్యత పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులకు అవగాహన కలుగుతుందని కళాశాల కర్స్పాండెంట్ టి. థియోఫిలస్ తెలియజేస్తూ విద్యార్థులు చేపట్టే ఇటువంటి మంచి కార్యక్రమంలకు ఆదర్శ్ కళాశాల లెక్చరర్లకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఆర్టీసీ కాలనీ పార్కులో...

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం నియర్ ఆర్టీసీ కోలనీ పార్కులో బిజెపి సీనియర్ నాయకుడు, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు మొక్కలు నాటారు. అనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులతో కలిసి గ్రీన్ ర్యాలీ నిర్వహించి, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మూట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కె.వి.ఆర్ లక్ష్మి, కంచిబోయిన వెంకట సంతోష్,జగ్గు నాయుడు, చిన్నం నాయుడు,సంగమేశ్వరరావు, రవిశంకర్, రామునాయుడు, రామసూరి, సత్యం నాయుడు, శివానందరావు, శ్రీనివాసరావు, మూర్తి, రామారావు, నీలిమ, పద్మావతి, వెంకటలక్ష్మి, సుధారాణి జీవీఎంసీ 95వ వార్డు శానిటేషన్ ఇంచార్జ్ లాజర్, శానిటేషన్ సెక్రటరీ, శానిటేషన్ సూపర్వైజర్లు, పారిశుద్ధ్య కార్మికులు, కోలని ప్రజలు పాల్గొన్నారు.

ఆనందపురం : పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమైన సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. వన మహోత్సవం సందర్భంగా మండలంలో గిడిజాల గ్రామపంచాయతీ దిబ్బడి పాలెం గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులతో కలసి కొబ్బరిచెట్లు నాటారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని, పర్యావరణానికి తమ వంతుగా తోడటు అందించాలని అప్పుడే పర్యావరణం బాగుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, కోరాడ వైకుంఠం, ఉపాధి హామీ శ్రామికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఎం పాలెం : ప్రపంచ పర్యావరణ దినో త్సవాన్ని

పురస్కరించుకొని జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో గ్రీన్ ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్కసారి వాడి పడేసి ప్లాస్టిక్ వస్తువుల నివారణ,కాలుష్య నివారణ గురించి తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలు గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ ర్యాలీ సాగింది.మధురవాడ రైతు బజార్ ఆవరణంలో జోనల్ కమిషనర్ కనమాలక్ష్మి తో కలిసి కార్పొరేటర్ హేమలత మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పచ్చదనం పరిశుభ్రత కోసం శ్రమించాలని,విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకొని, భవిష్యత్తు తరాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ లేదా నారసంచులనే మాత్రమే వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -2 కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, ఏ ఎం హెచ్ ఓ కిషోర్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు,సానిటరీ సెక్రటరీలు,సూపర్వైజర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మన భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి వ్యక్తి తమ మాతృమూర్తి జ్ఞాపకార్థం ఒక పచ్చని మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు పిలుపునిచ్చారు.పద్మనాభం మండల పరిషత్,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది సంయుక్తంగా స్థానిక ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం

నిర్వహించిన అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో మండలంలో విభేదాలు విడిచి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పద్మనాభం మండల కేంద్రం వద్ద ఉన్న కన్నయ్య కోనేరు గట్టుపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ,అధికారులు కొబ్బరి మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అంటూ నినాదాలు చేశారు.అలాగే పాండ్రంగి గ్రామపంచాయతీ పరిధిలో కొబ్బరి మొక్కలను స్థానిక పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలోఅంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటారు.ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు,స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు,ఎంపీడీవో ఎం విజయ్ కుమార్,పద్మనాభం మండల టీడిపి అధ్యక్షులు కోరాడ రమణ ,మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు,తెలుగు యువత అధ్యక్షులు కాల సత్యనారాయణ,పద్మనాభం మండలం బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి,ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు,మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు,ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ గౌరీ,పాండ్రంగి పంచాయతీ కార్యదర్శి శారద,పంచాయతీ సభ్యులు మహంతి శ్రీను,ఇతర ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

పెదగంట్యాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా

చంద్రబాబునాయుడు పిలుపు మేరకు 75వ వార్డు పరిధిలోని జీవీఎంసీ మైదానంలో 75వ వార్డుకు సంబంధించిన శానిటేషన్ మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యములో కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భములో ఆమె మాట్లాడుతూ ప్రతి పౌరుడు విధిగా పర్యావరణ పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే జరిగే పరిణామాలు మనందరికీ తెలుసు కనుక మీ ఇళ్లల్లో అవకాశం ఉన్న ప్రదేశాలలో మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డుకు చెందిన శానిటేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆమెతో పాటు పాల్గొన్నారు.

మల్కాపురం : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం పరిధి 60 వ వార్డు ఎంఐజి లో ఉన్న శివాలయం పార్క్, రాధ కృష్ణ ఇంటి వద్ద , దివాకర్ స్కూల్ పార్క్ లలో బంగారు రాజు సహకారం తో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు వార్డ్ కార్పొరేటర్ పీవీ సురేష్, పాల్గొని మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో

ఎం ఐ జి కాలనీ వాసులు రత్నం, అదారి శివ, సూర్య ప్రాజెక్ట్స్ శ్రీనివాస్, రాజేష్, రాధ, బొమ్మిడి శ్రీను, ఎంఐజి శ్రీను, సతీష్, సంతోష్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌లో...

బ్యూరో-విశాఖపట్నం : పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఏపీఈపీడీసీఎల్‌లో నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి.సూర్యప్రకాష్, సీజీఎంలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, వి.విజయలలిత, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, ఎస్.హరిబాబు, బి.అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : భూతాపాన్ని తగ్గించి మరికొన్ని తరాలు

ఆనందంగా బతికేందుకు అమ్మ పేరుతో మొక్కలు నాటడానికి ప్రజలందరూ ముందుకు రావాలని బిజెపి పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెందుర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఆనంద్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ అర్జున్ రావు సర్వేయర్ రమణ తదితర సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వచ్చే 70 రోజులు పాటు ప్రతి రోజు మొక్కలు నాటడానికి బిజెపి శ్రేణులు సంకల్పించాయని వెల్లడించారు. పెరుగుతున్న జనాభాతో పర్యావరణానికి తీవ్ర ముప్పు కలుగుతోందని, దాన్ని నివారించడానికి విరివిగా మొక్కలు నాటడమే పరిష్కారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ యూనిట్ విద్యార్థులు అధ్యాపకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిప్రదక్షిణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి జూలై 09, 10వ తేదీల్లో సింహాచలం గిరి ప్రదక్షిణ సీపీ, జేసీ, సింహాచలం కార్య నిర్వహణ అధికారి, ఇతర అధికారులతో కలిసి గిరి ప్రదక్షణ ఏర్పాట్లపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమావేశం నిర్వహించారు. జూలై 09, 10వ తేదీల్లో ఆషాఢ పౌర్ణమి శుభ ముహూర్తాన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి గిరి ప్రదక్షిణ నిర్వహించనున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని, సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా చూడాలన్నారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై గురువారం సాయంత్రం జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల గిరి ప్రదక్షిణకు, స్వామి వారి దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు.. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి ఎన్.హెచ్.ఎ.ఐ. వారిని సమన్వయం చేసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. క్యూలైన్లను పక్కాగా ఏర్పాటు చేయాలని, గాలి, వానలకు ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను, ట్రాఫిక్ ను క్రమబద్ధీరించేందుకు పోలీస్ బందోబస్తు, పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

క్యూలైన్లు, రద్దీ ప్రదేశాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, మరుగు దొడ్లు, ద్దీ ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, ముందుగానే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆలయ ఈఓ సూచనల మేరకు అవసరమైన అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో పాటు ఒక వైద్యుడు, ఏఎన్ఎం లేదా ఆశా వర్కర్లను శిబిరాల వద్ద ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తులు ప్రదక్షిణ చేసే ప్రాంతాలతో పాటు రద్దీ ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ కొనసాగాలని, అవసరమైన మేరకు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్పుఘర్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు స్నానాలు చేయు సమయంలో ఏ విధమైన నీటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా జాగ్రత్తలు చెప్పాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికారులకు సూచించారు. స్వామి వారి కొండపై అగ్ని మాపక యంత్రం, ఫైర్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. అదనపు టిక్కెట్ కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుదీకరణ చేయాలని, ఎల్ఈడీ లైట్లను అమర్చాలని, జనరేటర్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి తగిన

చర్యలు చేపట్టాలని సూచించారు. సూచిక బోర్డులను పెట్టాలన్నారు. బస్ ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు భక్తులకు ఇబ్బంది లేకుండా బారికేడింగ్ తో కూడిన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. మ్యాన్ హోల్స్ ఉంటే గుర్తించి చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. స్టాల్స్ పెట్టుకునే వారికి ముందుగానే అనుమతి ఇచ్చి.. సంబంధిత మార్గదర్శకాలు జారీ చేయాలని, భక్తులు నడవడానికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.%ఎ%సమావేశంలో భాగంగా ప్రధాన అర్చకులు జి. శ్రీనివాసాచార్యులు వైదిక కార్యక్రమాల షెడ్యూల్ ను వివరించారు. జూలై 09వ తేదీ ఉదయం నుంచి దర్శనాలు మొదలవుతాయని, ఆ రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రచార రథయాత్ర ప్రారంభమవుతుందని, తొలి పావంచా వద్ద కొబ్బరి కాయ కొట్టడం ద్వారా గిరి ప్రదక్షిణ మొదలవుతుందని పేర్కొన్నారు. 10వ తేదీ సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగుతాయని, ఆ రోజే స్వామి వారికి నాలుగో విడత చందనోత్సవం జరుగుతుందని వివరించారు.32 కి.మీ. మేర గిరి ప్రదక్షిణ... భక్తులకు ఇబ్బంది లేకుండా వసతులపై ఈవో వేంద్ర త్రినాథరావు మాట్లాడుతూ యంత్రాంగం సహకారంతో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం తరఫున చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా గుర్తించిన 28 ప్రదేశాల్లో 290 తాత్కాలిక టాయిలెట్లు, 129 శాశ్వత టాయిలెట్లు, జీవీఎంసీ ఆధ్వర్యంలో మరొక 29 శాశ్వత టాయిలెట్లు, 31 వైద్య శిబిరాలు, 6 ప్రధాన ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కొండపైన 170, దిగువన 58 సీసీ కెమెరాలు ఉన్నాయని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరిన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తొలి పావంచా వద్ద అవసరానికి తగిన విధంగా కొబ్బరి కాయలు కొట్టేందుకు కౌంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఏడీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, సింహాచలం దేవస్థానం ఆలయ ఈఓ త్రినాథరావు, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నన్నారు.

భీమిలిలో వినియోగదారుల సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-తగరపువలస : భీమునిపట్నంలో వినియోగదారులకి వివిధ రకాల సేవలు అందించడానికి నూతనంగా వినియోగదారుల సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు అయింది.వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రజా సమస్యలపై జవాబుదారీతనం ఉండేలా కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన పి.ఆర్.వి.వర్మ ప్రకటించారు.గురువారం భీమిలిలో ఈ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ప్రతి సోమవారం అధికారులకు సమస్యలపై వినతిపత్రాలు అందిస్తామని అన్నారు.విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశానికి కె.సన్యాసినాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బేనర్ ని ఆవిష్కరించారు. భీమిలి సమస్యల పరిష్కారానికి వివిధ తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా టి.భీమారావు అధ్యక్షుడుగా కె.ఎస్.నాయుడు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా మైల పల్లి లక్ష్మణరావు. ప్రధాన కార్యదర్శి గా పి.రాజేంద్రప్రసాద్ వర్మ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎమ్.సూర్య శ్రీనివాస్ కోశాధికారిగా పిస్నింటి ఎర్రయ్యరెడ్డి ఎన్నికయ్యారు గౌరవ సలహాదారులుగా ఎమ్.ఆనందరావు బొ ట్ట సూరిబాబులను ఎన్నుకున్నారు. లీగల్ అడవైజర్ గా ముమ్మిడిశెట్టి సునీల్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎల్.ఆదినారాయణ.ఎస్. జోగారావ్.పి.రామకృష్ణ. జి.పైడి రాజు. కె.సన్నిబాబు, కార్యదర్శులుగా పి.వి.ఎస్. ఎన్. రాజు చిత్రపు శంకర్ రావు ఇ. కుమారస్వామి.గాదు మురళి ఎల్.కనకేశ్వర్‌రావులు ఎన్నికయ్యారు. అనుబంధ కమిటీలకు 1.టి.కోటేశ్వరరావు, రవాణా, 2. పి.ఐ. రోమర్, విద్య, 3.దారపు అప్పారావు, రెవెన్యూ, 4.జె.నారాయణ మూర్తి, వైద్యం ఎన్నికయ్యారు.

డీఎస్సీ ప్రిపరేషన్‌కు 90 రోజులు గడువు ఇవ్వాలి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షఫీ ఉల్లా

విశాలాంధ్ర-పెందుర్తి : సుదీర్ఘకాలం తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ వెలువరించడం హర్షదాయకమని అయితే ప్రిపరేషన్ కు కేవలం 45 రోజులు మాత్రమే గడువు ఇవ్వడం సరికాదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా అన్నారు. గురువారం పెందుర్తిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని, వారిలో చాలామందికి ఇదే ఆఖరి అవకాశంగా ఉంటుందని చెప్పారు. సమయాభావం వల్ల వారంతా సరిగా ప్రిపేర్ కాలేక అవకాశాన్ని కోల్పోతారని, కాబట్టి ప్రభుత్వం పునరాలోచించి డిఎస్సీ ప్రిపరేషన్ కు 90 రోజుల గడువును పెంచాలని షఫీ ఉల్లా డిమాండ్ చేశారు. నిరుద్యోగులు గోడును పెడచెవిన పెట్టడం అంటే ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనని, ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి డీఎస్సీ ప్రిపరేషన్ గడువును 90 రోజులకు పెంచాలని షఫీ డిమాండ్ చేశారు.

ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ

విశాలాంధ్ర-విశాఖపట్నం : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్‌గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ & ఆంధ్రప్రదేశ్‌లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ & అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్‌తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్‌తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై రాయితీ ప్రకటించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్25 అల్ట్రాపై అద్భుతమైన పరిమిత-కాల ఆఫర్‌ను ప్రకటించింది. మొదట్లో రూ. 129999 ప్రారంభ ధరతో లభించిన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా ఇప్పుడు కేవలం రూ. 117999 వద్ద అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై ప్రత్యేక ధర వద్ద రూ. 12000 తక్షణ క్యాష్‌బ్యాక్ కూడా కలిసి ఉంటుంది. వినియోగదారులకు ఈ ఆఫర్ , మరింత ఆకర్షణీయంగా మలుస్తూ , గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో కూడా అందుబాటులో ఉంది. మెరుగైన లభ్యత కోరుకునే వినియోగదారులు నెలకు రూ. 3278 నుండి ప్రారంభమయ్యే నో-కాస్ట్ ఈఎంఐ ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్‌లు కస్టమర్‌లకు సామ్‌సంగ్ యొక్క ప్రతిష్టాత్మకమైన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాను సొంతం చేసుకోవటానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తాయి, ఇది సామ్‌సంగ్ యొక్క అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరుడిగా కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాలో, మల్టీమోడల్ సామర్థ్యాలతో కూడిన ఏఐ ఏజెంట్లు ఒన్ యుఐ 7 ప్లాట్‌ఫామ్‌లో ఏకీకృతం చేయబడి, యాప్‌లలో సంక్లిష్టమైన పనులను సజావుగా నిర్వహించడానికి మరియు ప్రసంగం, వచనం, వీడియోలు మరియు చిత్రాల ద్వారా సహజ వినియోగదారు సంభాషణలను ప్రారంభించడానికి వీలు కల్పిస్తాయి. నౌ బ్రీఫ్ రోజు మొత్తం మార్గనిర్దేశం చేయడానికి తగిన సూచనలను అందిస్తుంది , నౌ బార్ కొనసాగుతున్న కార్యకలాపాలకు కొత్త కేంద్రాన్ని అందిస్తుంది. రైటింగ్ అసిస్ట్‌తో మెరుగైన ఉత్పాదకత నుండి డ్రాయింగ్ అసిస్ట్ ద్వారా విడుదల చేయబడిన అపరిమిత సృజనాత్మకత వరకు, గెలాక్సీ ఏఐ యొక్క విస్తరించిన సామర్థ్యాలు వినియోగదారులను వారి దైనందిన జీవితంలోని ప్రతి అంశంలో శక్తివంతం చేస్తూనే ఉంటాయి.

గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాతో మరిన్ని ఫీచర్లు ఉన్నాయి

కొత్త వి3 స్మార్ట్‌ఫోన్ సిరీస్‌ను విడుదల చేసిన అల్కాటెల్

విశాలాంధ్ర-విశాఖపట్నం : ప్రముఖ ఫ్రెంచ్ టెక్నాలజీ బ్రాండ్ అయిన అల్కాటెల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ వి3 సిరీస్‌ను భారతదేశంలో విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సిరీస్ లో మూడు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నాయిబీ అవి వి3 అల్ట్రా, వి3 ప్రో మరియు వి3 క్లాసిక్, ప్రతి ఒక్కటి భారతీయ యువతకు పరివర్తనాత్మక దృశ్య మరియు వినియోగదారు అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ఈ సిరీస్ టిసిఎల్ శక్తితో కూడిన పేటెంట్ ఆధారితమైన నెక్స్ పేపర్ డిస్ప్లే టెక్నాలజీతో రూపొందిన భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఇది డిస్ప్లే టెక్నాలజీ పరిణామంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అల్కాటెల్ యొక్క పేటెంట్ పొందిన ఎన్ ఎక్స్ టి పేపర్ డిస్ప్లే టెక్నాలజీ స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ఆవిష్కరణలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ డిస్ప్లే టెక్నాలజీ 4ఇన్1 డిస్ప్లే మోడ్‌ను , అసమానమైన దృశ్య అనుభవాన్ని ప్రదర్శిస్తుంది. శక్తివంతమైన రంగు పునరుత్పత్తి చేయటంతో పాటుగా కాగితం తరహా రీడబిలిటీతో అన్ని లైటింగ్ పరిస్థితులలో ఉన్నతమైన రీతిలో కంటికి సౌకర్యాన్ని అందిస్తుంది. విభిన్న వినియోగదారు అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ డిస్ప్లేలో నాలుగు విభిన్న వీక్షణ మోడ్‌లు ఉన్నాయి, అవి రెగ్యులర్ మోడ్, ఇంక్ పేపర్ మోడ్, కలర్ పేపర్ మోడ్ మరియు మాక్స్ ఇంక్ మోడ్, వీటిని ఒకే క్లిక్‌తో సులభంగా మార్చవచ్చు, సౌకర్యవంతమైన మరియు వ్యక్తిగతీకరించిన వీక్షణ అనుభవాన్ని ఇది అందిస్తుందనీ అల్కాటెల్ ప్రతినిధి చెప్పారు.